28–03–2023,*

*విశాఖపట్నం.*

*జి–20 సదస్సుకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీఎం శ్రీ వైయస్.జగన్ ఆత్మీయ విందు.*

*విందు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంస్కృతిశాఖ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన.*

*ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన.*

*ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ, సాంస్కృతిక పరిణామంతో పాటు రాష్ట్ర చారిత్రక క్రమాన్ని తెలియజెప్పేలా ప్రత్యేక నృత్యప్రదర్శన.*

*కృష్ణ, గోదావరి, పెన్నా, తుంగభద్ర, వంశధార, సువర్ణముఖీ నదీ తీర ప్రాంతాలలో ఘనంగా విలసిల్లిన రాష్ట్ర చారిత్రక వారసత్వం, వ్యవసాయ, పాడి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ వైభవాన్ని తెలియజెప్పేలా ప్రత్యేక నృత్య ప్రదర్శన.*

*క్రీస్తు పూర్వం కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో మానవ పరిణామ క్రమం, దేశ చరిత్రలో గొప్ప చక్రవర్తిగా పేరుగాంచిన తెలుగు నృపతి గౌతమీపుత్ర శాతకర్ణి పరిపాలనాకాలంలో తెలుగునేల వైభవాన్ని చాటిచెప్పేలా ప్రదర్శన.*

*పంచమవేదం మహాభారతాన్ని తెలుగులో అనువందించిన గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిపాలించిన రాజరాజనరేంద్రుడు ఆస్థానకవి నన్నయతో పాటు, అంగట్లో రాశులుగా రత్నాలు అమ్మిన వైభవంతో తెలుగునేలను పాలించిన ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయులనాటి వైభవం, అష్టదిగ్గజ కవులు, వారి సాహిత్యం, హంపీ వైభవం మొదలుకుని ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి నవరత్నాల ద్వారా పేదలందరికీ సంక్షేమఫలాలు సమానంగా అందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నవ్యాంధ్ర– దివ్యాంధ్ర పేరుతో కూచిపూడి నాట్య అభినయరీతిలో ప్రదర్శన.*

*ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.*